మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## ప్రజా ఫిర్యాదులను సత్వరమే
# పరిష్కరించాలి: కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులను సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అదనపు కలెక్టర్లు, ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావు, లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన
# నూతన ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి టౌన్ జులై 15 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిధర్, 2017 ఐపీఎస్ బ్యాచ్ గతంలో ఎస్పీ, డీఎస్పీ గురజాల, డీఎస్పీ భైంసా, ఏసిపి సుల్తాన్ బజార్, ఏసిపి గజ్వేల్, ఓఎస్‌డి మహబూబ్‌బాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ, డిఎస్పీ, ఎస్‌ఓటి రాచకొండ, ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈనెల10 వతేదీన వెలువడిన రాష్ట్రప్రభుత్వ ఐపీఎస్ బదిలీఉత్తర్వులమేరకు గిరిధర్ వనపర్తిఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్టపరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధానధ్యేయంగా పనిచేస్తూ, భరోసా కలిగే విధంగా పోలీ సింగ్ ఉంటుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రత విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా సోగారు పోలీస్ అధికారులను ఆదేశించారు.



# ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి..

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 15 ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారం చూపాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావుతో కలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని, పరిష్కారం కానీ వాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారమివ్వాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమానికి 49 ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



## జోగులాంబ అమ్మవారిని
# దర్శించుకున్న మంత్రి ఎమ్మెల్యే

**ఇటిక్యాల జులై 15 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన ఐదవ శక్తి పీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని సోయవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మంత్రి ప్రతాప్ సింగ్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు .



## పాలమూరును
# పట్టించుకోలేదు..



బాలనగర్‌లో ర్యాలీగా వస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



బాలనగర్‌లో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

- ◆ బతుకులు మారలేదు..పాలకులు కోటీశ్వరులయ్యారు..
- ◆ గత పదేండ్ల పాలనలో సాగునీరివ్వలే..
- ◆ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులే..
- ◆ పాలమూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..
- ◆ ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ◆ జడ్చర్ల నియోజకవర్గంలో రూ.118కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- ◆ అధికారిక హోదాలో తొలిమహిళా ఎంపీగా పాల్గొన్న డీకే అరుణ
- ◆ హాజరైన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, యెన్నం, జీఎంఆర్

**మహబూబ్‌నగ్ బ్యూరో, బాలనగర్, మిడ్జిల్, నవాబ్‌పేట, జూలై15, ప్రభాతవార్త:** ఇక్కడ నుంచి ఎంపీగా గెలిపిస్తే కనీసం పాలమూరును పట్టించుకోలేదని, పదేండ్లు ముఖ్య మంత్రిగా ఉండి ఎండబెట్టారని, కాలువలు తర్వాలు తప్పా సాగునీరు ఇవ్వలేదని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజ కవర్గంలో రూ.118కోట్లలో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణతోపాటు ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. బాలానగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు ఉన్న 28 కి.మీ. డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఆర్‌అండ్‌బి రాష్ట్ర శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక ఎమ్మెల్యే జనుపల్లి అనిరుధ్‌రెడ్డి, మహబూబ్‌నగర్, దేవరకద్ర, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీఓ నవీన్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంఛార్జి ఎంపిడిఓ విజయకుమారి, అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి రాజాపూర్ చేరుకున్నారు. రాజాపూర్ నుంచి రంగారెడ్డి గూడ వరకు రూ.30కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మిడ్జిల్ మండలంలో కొత్తపల్లి గ్రామం నుండి సిలువేరు, అయ్యవారిపల్లి, వెలుగొండ, కొత్తూరు, మిడ్జిల్ గ్రామాల వరకు రూ. 12 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో - మిగతా4లో..



మిడ్జిల్‌లో శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

## కేటాయించిన వన మహోత్సవ లక్ష్యాలను
# వంద శాతం సాధించాలి:జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త:** విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భావితరాలకు మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పచ్చదనం పెంపొందించడం కోసం ప్రజలందరు భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా 15 లక్షల మొక్కలు నాటేందుకు జోగులాంబ గద్వాల్ జిల్లాకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలకు 2.8 లక్షల మొక్కలను ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని అన్ని గ్రామ మండల స్థాయిలో ఎంపిడిఓలు, మహిళా సంఘాల అధ్వర్యంలో పెద్దఎత్తున మొక్కలు నాటడం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 35 శాతం మొక్కలు నాటడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జులై , ఆగస్టు మాసాలలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఈ రెండు నెలలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించే విధంగా మొక్కలు నాటి అట్టి మొక్కలను సంరక్షించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు భాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. ఆలోచన బాగున్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని, నాటిన ప్రతి మొక్కను ఎంతో బాధ్యతతో సంరక్షించేందుకు ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావు, జెడ్పిసిఈఓ కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్, సీఈఓ కాంతమ్మ

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా

**మక్తల్,జులై 15 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపడంద్వారా ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎక రాకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నా రు. మండలంలోని భూత్పూర్ వద్ద గల భూత్పూర్ జలాశయం నుంచి ఆయకట్టు భూములకు సోమవారం ఆయన సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జలాశయం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తూముల ద్వారా నీటిని దిగువకు వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని ఒక లక్షా పదకొండు వేల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజీవ్‌భీమా ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి, సంగంబండ, భూత్పూర్ జలాశయాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా సాగునీరు పూర్తి స్థాయిలో అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని గత ఆరు నెలలుగా పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ఆయకట్టు భూములకు సాగునీరు విడుదల చేశామన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకుని పంటలు సమృద్ధిగా పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డీఈ సతీష్, ఏఈఈ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసి జి. లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి గడ్డంపల్లి హన్మంతు, నాయకులు గణేష్, రవికుమార్, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.



తూముల ద్వారా నీటిని దిగువకు వదులుతున్న ఎమ్మెల్యే

## అర్ధరాత్రి మంటల్లో బస్సు..
# తప్పిన ఘోర ప్రమాదం

**డీసీఎం, ఏపీఎస్ఆర్టీసి బస్సుఢీ.. బస్సులో చెలరేగిన మంటలు**

**మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల**

**సమీపంలోని బురెడ్డిపల్లి క్రాస్‌రోడ్ వద్ద ప్రమాదం**


**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 15 ప్రభాతవార్త :** డీసీఎంను ఢీకొనడంతో ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగిన ఘటన మహబూబనగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని బూరెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధర్మవరం డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు 36 మంది ప్రయాణీకులతో హైదరాబాద్ నుండి ధర్మవరానికి బయలుదేరింది. ఈ క్రమంలో అర్ధరాత్రి 1.45 గం.ల సమయంలో బూరెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటున్న డీసీఎంను ఆర్టీసి బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆర్టీసి బస్సుకు మంటలు అంటుకోగా పూర్తిగా దగ్ధమైంది. గాఢనిద్రలో ఉన్న ప్రయాణీకులు మేల్కొనే లోపే చుట్టూ మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే బస్సు వద్దకు చేరుకుని ప్రయాణీకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో బస్సులో నిద్రిస్తున్న 20 మందికి గాయాలయ్యాయి. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణీకులంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణీకులను సురక్షితంగా బయటకు చేర్చారు. గాయాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పేశారు.



మంటల్లో దగ్ధమవుతున్న బస్సు

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..
### జిల్లా కలెక్టర్ విజయందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 15 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను స త్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి (55) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన ఆర్జీలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ రవికుమార్, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

# కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం..

**కులమతాలకతీతంగా పథకాలు**

**జిల్లాలో రూ. 270 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు**


**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**395 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 15 ప్రభాతవార్త :** కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో 395 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందించి మాట్లాడారు. పార్టీలకతీతంగా అధికారులు ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల పట్ల ఏనాడూ వివక్ష చూపదని ఆయన స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళా పక్షపాతి అని, మహిళల చేతిలో విద్యా వ్యవస్థ ఉంటే బలపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బలంగా విశ్వసి స్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అందుకే పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు పాఠశాల విద్యా కమిటీలను, పాఠశాల మరమ్మతులు చేయడం కోసం మహిళా సంఘాలకు అప్పజెప్పారని ఆయన చెప్పారు. మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రూ. 270 కోట్లతో డ్రైనేజ్, సిసిరోడ్ల కోసం శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రూ.37కోట్లతో పట్టణంలో అత్యవసరమైన డ్రైనేజీ వ్యవస్థ పనులు చేయుటకు నిధులు మంజూరు జరిగాయని, మరో రూ.40కోట్ల పనులకు టెండర్లు పిలుస్తామని, రూ.600కోట్ల ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. ఈసంవత్సరమే సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి మన పట్టణంలో చేసుకునే అవకాశం ఉందని ఆయన చెప్పారు. మున్సిపల్ పరిదిలోని వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లకు, ఛైర్మన్‌కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం జరిగిందని వారి వార్డుల్లో వారే సమస్యలు పరిష్కారం చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని, అందుకే బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటుగా గృహవినియోగదారుల 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరుతోనే వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత కనీసం రెండు మూడు చెట్లైనా నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మహ బూబ్‌నగర్ పట్టణంలో ఈ సంవత్సరం 50 వేల మొక్కలు నాటాలనే లక్ష్యం నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, తహసి ల్దార్ గాన్సీరాంనాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖా ద్రి, బి. సుధాకర్ రె డ్డి, ఫయాజ్, టంకర కృష్ణయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, పట్టణ కౌన్సిలర్లు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే,మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

# ఎడతెరపి లేని వర్షాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం

**పాతబడిన మిద్దెలు ఉంటే**
**వెంటనే కుటుంబాలను ఖాళీ చేయించాలి...!**
**ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి...!**
**వర్షాల కారణంగా విద్యుత్**
**సమస్య లేకుండా చూసుకోవాలి...!**
**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్**


సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్


సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు

**వనపర్తి ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త :** జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలిని తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్ నుండి జిల్లా అధికారులతో పాటు వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ఎడతెరపి లేని వర్షాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పరిస్థితుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయని, రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటిల్లో పాతబడిన మిద్దెలు ఉండి శిధిలావస్థకు చేరుకొని ఉంటే ఎలాంటి వాటిని గుర్తించి వెంటనే అందులో నుంచి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. మురుగు కాలువలు అన్ని శుభ్రం చేయించాలని ఎక్కడ కాలువలు నిండిపోయి ఓవర్ఫ్లో కాకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాడట్టి పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పెద్ద సమస్య ఉత్పన్నం అయితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండపైన ఎంతటి ప్రేమను చూపిస్తారో మన మహబూబ్‌నగర్‌పైన అంతే ప్రేమను పంచుతారు

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 15 ప్రభాతవార్త :** నల్లగొండపైన ఎంతటి ప్రేమను చూపిస్తారో మన మహబూబ్‌నగర్‌పైన అంతే ప్రేమను మంత్రి కోమటిరెడ్డి పంచుతారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన అనంతరం జడ్చర్లలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన రోడ్లు కానీ, భవనాలు కానీ ఏ ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అయినా మంత్రి భాగస్వామి అవుతున్నారని, ఏది అడిగినా కాదనకుండా వెంటనే మంజూరు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు అన్ని వేళలా సహకారం అందిస్తున్నారని ఆయన కొనియడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వచ్చినందనగానే వెంటనే 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అన్ని జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మంజూరు చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డికే చెల్లిందని ఆయన స్పష్టం చేశారు. కాన్సెప్ట్ నమ్మిన వ్యక్తి అని, ఇతరులో స్ఫూర్తిని నింపడమే కాదు తాను కూడా అదే స్ఫూర్తితో పనిచేసి అభివృద్ధికి చిరునామాగా మారిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. మహబూబ్‌నగర్‌కు అధిక శాతం జాతీయ, అంతర్ రాష్ట్ర రహదారులు ఉన్నాయని కన్యాకుమారి హైవేను 12 వరుసలకు శ్రీశైలం 6 వరుసలకు, రైచూర్ హైవేను కూడా అభివృద్ధి చేయాలని కోరారు. మంత్రి గ్రీన్‌వేస్, గ్రీన్‌హైవేస్‌గా చేయడానికి వారు కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించి మహబూబ్‌నగర్ జిల్లాలోని రోడ్లు అభివృద్ధికి కృషి చేయాలని, అన్ని రంగాల్లో మహబూబ్‌నగర్ అభివృద్ధికి మంత్రి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజావాణి వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

**గద్వాల్ ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త:** నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి 18 ఫిర్యాదులు రాగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆయా సర్కిల్ అధికారులకు, ఎస్సైలకు సూచించారు. పట్టదగిన నేరాలలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ బాధితులకు భరోసానిచ్చారు. అలాగే సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకోవలసిందిగా ఫిర్యాదు దారులకు సూచించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 10 ఫిర్యాదులు, గొడవలకు సంబంధించి 1, ప్లాట్స్ కబ్జాకు సంబంధించి 2, పత్తి పంటను నాశనం చేయుటకు సంబంధించి 1, ఫోర్జరీకి సంబంధించి 1 ఫిర్యాదు, వేధింపులకు సంబంధించి 1. ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు రావడం జరిగింది.



## అమిస్తాపూర్‌లో ఉచిత కుట్టు శిక్షణను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..!!

**భూత్పూర్,జులై15,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ ఎనిమిదోవార్డు కౌన్సిలర్ తైసిన్ ఫాతిమా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణను సోమవారం మున్సిపల్‌చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ బస్వ రాజ్‌గౌడ్ మాట్లాడుతూవార్డులో ఉచితంగా మహిళలకు కుట్టుశిక్షణ ఏర్పాటు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్ భర్త,బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ హుస్సేన్‌తో పాటు నాయకులు కెంద్యాల శ్రీనివాస్,తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం బస్టాండులో రాస్తారోకో



**అమరచింత జులై 15 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలో బీసీ కాలనీ వాసులకు త్రాగునీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీసీ కాలనీ వాసులు బస్టాండులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, గత ఐదు నెలలుగా బీసీ కాలనీకి త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని అనేకమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఫలితం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి కోసం బీసీ కాలనీవాసులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకొని పోలీసులు , మున్సిపల్ అధికారులు ఆందోళనకారులతో అనేకమార్లు చర్చలు జరిపారు. ఆందోళనకారులకు మున్సిపల్ మేనేజర్ కృష్ణయ్య బీసీ కాలనీవాసులకు త్రాగునీటి కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని ఆందోళన కారులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. త్రాగునీటి కోసం బీసీ కాలనీ వాసులు చేపట్టిన రాస్తారోకో వల్ల బస్సులు, ప్రైవేట్ వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అలాగే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బీసీ కాలనీ వాసులు చేపట్టిన రాస్తారోకో కి సిపిఎం, సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ నాయకులు మద్దతుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీవాసులు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఇంచార్జి ఏజీపీ వరలక్ష్మి దేవి


**గద్వాల ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. ఇంచార్జి ఏజీపీ వరలక్ష్మి దేవి, అడిషనల్ పీపీ త్రిపాఠీ, ఆనంద్‌కుమార్, రామస్వామి, సీనియర్ అడ్వకెట్లు కృష్ణరెడ్డి, మణిందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## సీడ్స్ చైర్మన్‌కు ఘన సన్మానం

**వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**

**వనపర్తి టౌన్ జులై15 ప్రభాతవార్త:** రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అయిన అన్వేష్ రెడ్డిని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి సోమవారం హైదరాబాదులో ఆకా భవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాల అధ్యక్షులు అన్వేష్ రెడ్డికి పుష్ప గుచ్చం ఇచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో దాదాపు 11 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుంది పాలమూరు జిల్లా ప్రాజెక్టుల కింద సాగవుతున్న రైతులకు నాణ్యతమైన విత్తనాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఇక్కడ నకిలీ విత్తనాలతో ప్రతి సీజన్ లో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. కావున కల్తీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విత్తనాలు అందజేయాలని రాష్ట్ర సీడ్స్ అధ్యక్షుని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు,నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్ మహబూబ్‌నగర్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, నాగర్‌కర్నూల్ కిసాన్ అధ్యక్షుడు రంగస్వామి, బాల్ రెడ్డి, ఆంజనేయులు, రాములు నాయుడు, కృష్ణ వివిధ మండలాల కిసాన్ సెల్ అధ్యక్షులు ఉమ్మడి జిల్లా కెళ్ళి వచ్చిన రైతులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భూత్పూర్ చౌరస్తా చినుకు పడితే చిత్తడే..!!

**- సౌకర్యాలలేమితో సతమతమౌతోన్న భూత్పూర్ బస్టాండ్**

**భూత్పూర్,జులై 15,ప్రభాతవార్త :** రయ్‌మని దూసుకెళ్లే వాహనాలకు రహదారి కూడలి..రోజుకు వందల సంఖ్యలో వెళ్లే బస్సులు,నిత్యం వేల సంఖ్యలో తమ గమ్యస్థానాలకు చేరుకునే ప్రయాణీకులతో రద్దీగా ఉండే భూత్పూర్ బస్టాండ్ మాత్రం చినుకు పడితే చాలు చిత్తడిచిత్తడిగా మారుతోందని అటు ప్రయాణీకులు,ఇటు రోడ్లపై పండ్లు,కూరగాయలు,బడ్డీకొట్లు,టీకొట్లు పెట్టుకుని జీవనాన్ని సాగించే హాకర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూత్పూర్ జాతీయ రహదారి కూడలి పలు గ్రామాలు,జిల్లాలు,రాష్ట్రాలకు ప్రధాన కూడలిగా ఉంటోంది. ఇక్కడి నుంచి రాయలసీమ,కర్నాటక,తెలంగాణ ప్రధాన నగరాలకు బస్సుల్లో నిత్యం వందల సంఖ్యలో ప్రయాణీకులు తమ ప్రయాణాల్ని సాగిస్తుంటారు.ప్రయాణీకులకు నిలువ నీడైనా లేక ఎండా,వానలకు రోడ్ల ప్రక్కన ఉండే హోటళ్లు,కిరాణ దుకాణాల్లోకి వెళ్లే పరిస్థితి.ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా రోడ్డున రొడ్డుకిరువైపుల డ్రైనేజీలకు తీసిక కాల్వలు పూడ్చకపోవడం,గుంతలు చెర్వుకుంటలుగా మారడం,వర్షాలకు అవి పెద్ద చెర్వులుగా తయారవడం తమకు అసౌకర్యంతో పాటు గిరాకీలను కోల్పోవాల్సి వస్తోందని పలువురు హాకర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్నపాటి వర్షానికే రోడ్డు తటాకాన్ని తలపిస్తోందని విమర్శిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు మహబూబ్‌నగర్ జిల్లా రొడ్డుకిరువైపుల రొడ్డును సమతలంగా మార్చి రొడ్డుపై నీరు నిల్వనీయకుండా చూడాలని పలువురు దుకాణాదారులు,హాకర్లు కోరుతున్నారు.


చిన్నపాటి చినికులకే చిత్తడిగా మారుతోన్న భూత్పూర్ బస్టాండ్


భూత్పూర్ బస్టాండ్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా రోడ్

## అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ల రిటైర్మెంట్ బెనిఫిట్‌ను పెంచి అమలు చేయాలి

**ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేత**

**మక్తల్ టౌన్,జులై 15 ప్రభాతవార్త :** తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్రంలోని ఎమ్మెల్యేల ఇళ్ళముందు ధర్నా కార్యక్రమం జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహం ఉంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇంటి వరకు ర్యాలీ జరిపి అనంతరం అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మీ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 24 రోజులు సమ్మెచేసి సాధించుకున్న డిమాండ్లను ఈప్రభుత్వం పరిష్కారం చేయాలని టీచర్ల రిటైర్మెంట్ బెనిఫిట్ 2 లక్షలు హెల్పర్లకు 1, ఇవ్వాలని హెల్పర్ల ప్రమోషన్ విషయంలో గత విధానాన్ని కొనసాగించాలని కోరడం జరిగింది. అంగన్‌వాడీలకు కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ అమలు పెన్షన్ ప్రమాద భీమా తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడిలు ఐక్యంగా పోరాడాలని మన సమస్యలు పరిష్కారానికి పోరాటమే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిఆర్ గోవిందరాజ్ మాట్లాడుతూ గత 30,40 ఏళ్లుగా పని చేస్తున్న అంగన్‌వాడిలకు కనీసం వేతనం, సమ్మెలో సాధించుకున్న హక్కులు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, ప్రాజెక్టు అధ్యక్షురాలు డి. విజయలక్ష్మి, రాధిక,ఎన్. భాగ్యలక్ష్మి, యశోద, పంచలింగాల లక్ష్మి, మన్నెమ్మ, రామేశ్వరి, ఎం.జయమ్మ, విజయలక్ష్మి, భాగ్యమ్మ, మాగనూరు సెక్టార్ ప్రసన్న,శివకుమారి, శోభకృష్ణ, సెక్టార్ మల్లమ్మ, రాగసుధ, ఆయేషా, నర్వ మండలం గిరిజ, జమున, డివైఎఫ్ఐ నాయకులు నరేష్, బి.శంకర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## పరిశుభ్రతే డ్రైడేల లక్ష్యం..!!

**- ప్రతీ శుక్రవారం(ఫ్రైడే) డ్రైడే.. - భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ రబ్**

**భూత్పూర్,జులై 15,ప్రభాతవార్త :** గ్రామాలు,పట్టణాల వార్డుల్లో పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతీ శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా పరిగణిస్తూ ఆరోగ్య చర్యలు చేపడుతున్నట్లు భూత్పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఖప్రభాతవార్తగతో మాట్లాడుతూ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ క్రిష్ట ఆదేశాల మేరకు తాము ప్రతీ శుక్రవారం చేపడుతున్న డ్రైడే మంచి సత్ఫలితాలిస్తోందని అన్నారు.కొని వార్డు ల్లో పేరుకుపోయిన నీటి గుంటలు,నిల్వఉన్న మురుగునీటి వల్ల ఈగలు,దోమలు ప్రబలి అతిసారా (డయేరియా),డెంగ్యు, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తున్నాయని తెలిపారు.ప్రతీ శుక్రవారం తమతో పాటు తమతోటి వైద్యులు,సిబ్బంది,వార్డు ఆఫీసర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయా వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ డ్రైడే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఆయా వార్డుల్లో పేరుకు పోయిన చెత్తా,చెదారాలు,వాడిన కొబ్బరి బొండాంలు,వాడి పడేసిన టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఎక్కడపడితే అక్కడ పడేయడం,ఇళ్ల ముంగిట మురుగునీరు వంటివి ఉండడ ఈగలు,దోమలకు పుట్టిల్లుగా మారి సీజనల్ వ్యాధులకు కారణాలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో కొందరి అమా యకత,నిరక్ష్యరాస్యత వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.వీరు పరిశుభ్రతను పాటించకపోవడం,ఇళ్ల ముందర మురుగునీరు ఉంటున్నా పట్టించుకొనకపోవడం వల్ల వారు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు.ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న డ్రైడేవల్ల చాలా మంది ప్రజలు అప్రమత్తమై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారని పేర్కొన్నారు.


డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,భూత్పూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు అనచలేరు బీజెవైఎం ధ్వజం

**ఆత్మకూర్ జులై 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాంగ్రెస్ తో పార్టీ ప్రభుత్వం అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను అనచలేరని భారతీయజనతా యువమోర్చా ఉద్యమాలను అనచలేరని భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి వై ఆనందు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు సోమవారం రోజు నిరుద్యోగులకు మద్ధతుగా డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలంటూ చలో హైదరాబాద్ బీజేవైఎం నాయకులు హైదరాబాద్ తరలి వెళ్తున్నారన్న విషయాన్ని పోలీసులు గమనించి ముందస్తుగా అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు గమనించి ముందస్తుగా అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు మద్ధతుగా బీజేవైఎం ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు సమయం కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మేరకు వాగ్దానాలను అమలు చేయాలని రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లుగా ఆయన హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీజేవైఎం నాయకులు బాలు, అంజి, వెంకటేష్ తదితరులు ఉన్నారు. అనంతరం పోలీసులు సొంత పోషికతుపై బీజెవైఎం నాయకుల విడుదల చేశారు.


ఆత్మకూరులో బీజేవైఎం నాయకులు అరెస్టు చేసిన దృశ్యం

## బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉట్కూర్,జులై 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఓబులాపురం, పగిడిమారి గ్రామాలకు బస్సు సౌకర్యం లేక పాఠశాలకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని నూతన బస్సు సౌకర్యాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని వేళలా కాంగ్రెస్ అండగా ఉంటుందని ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని బస్సు సౌకర్యాన్ని ప్రారంభించామని దీనివల్ల గ్రామాల అభివృద్ధి బాటలో నడుస్తాయని తెలియజేశారు. ఆయన వెనుక ఓబులాపురం పగిడిమారి గ్రామప్రజలు కాంగ్రెస్‌పార్టీమండల అధ్యక్షుడు విఘ్నేశ్వ ర్‌రెడ్డి,ఉట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటేష్‌గౌడ్,బసవరాజుగౌడ్,మోహన్‌రెడ్డి,సంతపురం రవి, భీమకవి,గ్రామప్రజలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 18వ తేదీన అప్రెంటిస్ జాబ్ మేళా

**గద్వాల ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఒకేషనల్ కోర్సెస్ ఎంఎల్టి, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఐటీ, కోర్సెస్‌ను విద్యాసంవత్సరం 2021-22, 2022-23, 202 3-24 అకాడమిక్ సంవత్సరంలో పూర్తిచేసిన వారు 18న మహబూబ్‌నగర్ ప్రభుత్వజూనియర్ ఒకేషనల్ కళాశాలలో ఉదయం 10గంటల నుండి మీ యొక్క స్టడీ సర్టిఫికెట్ తీసుకుని అప్రెంటిస్‌కు హాజరుకాగలరు.గద్వాల ఇంటర్మీడియట్ విద్యాధికారి యం.హృదయ రాజు పత్రికా ముఖంగా ఈవిషయాన్ని తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వడ్డె హనుమంతురెడ్డి ఎన్నిక

**ఉప్పునుంతల,జులై 15 ప్రభాతవార్త :** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) అత్యవసర కార్యవర్గ సమావేశం రాష్ట్ర రాజధానిలో సమావేశం జరిగింది. సోమవారం జరిగిన సమావేంలో రాష్ట్ర అసోసియేట్ నాగర్‌కర్నూల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన వడ్డె హనుమంతరెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం, ఈయన గత నెలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిపై జడ్పీహెచ్‌ఎస్ ఉప్పునుంతల నుంచి అమ్రాబాద్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలకు వెళ్లారు.ఉపాధ్యాయ సర్వీసులో చేరినప్పటి నుంచి ఎస్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా, జిల్లా, రాష్ట్ర క్యాదర్శిగా పనిచేశారు.ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఎం. పర్వత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సదనందంగౌడ్, ఉపాధ్యక్షులు పి. సతీష్,అదనపుకార్యదర్శి ఈశ్వర్,రాష్ట్రకార్యదర్శులు కె. లక్ష్మారావు, ఎం.సత్యనారాయణ, కె.రమేష్,నాగర్‌కర్నూల్‌జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.మురళి, కొత్తశ్రీధర్‌రావు,పూర్వప్రధాన కార్యదర్శి మామిళ్ళ సుదర్శన్, పుల్లారెడ్డి, నాగర్‌కర్నూల్ మండలం అధ్యక్షులు ఎస్. మధుసూదన్‌రెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న వారిలో వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## మొసళ్ళభారి నుండి రక్షించండి గ్రామస్తుల వేడుకోలు



**ఆత్మకూర్ జులై 15 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన ప్రజలు తమను మొసళ్ళభారి నుండి అటవీశాఖ అధికారులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ రక్షించాలని వేడుకుంటున్నారని ఆదివారం అర్ధరాత్రి మూలమల్ల గ్రామ సమీపంలో గల చెరువు నుండి మూడు మొసళ్ళు చెరువు కట్ట పైకి వచ్చి సంచరిస్తున్న నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన పలువురు యువకులు గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. మొసళ్ళు బయటకు వచ్చిన ప్రదేశానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో మళ్ళీ చెరువులోకి మొసళ్ళు జారుకున్నాయి గడిచిన రెండు నెలలుగా మూలమల్ల చెరువులో మొసళ్ళు సంచరిస్తున్న విషయాన్ని అటు ప్రభుత్వాధికారులకు గాని ప్రజాప్రతినిధులకు గాని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు, మూలమల్ల గ్రామం నుండి ఆత్మకూరుకు ప్రతినిత్యం వందలాదిమంది అదే చెరువు కట్టపై ప్రయాణిస్తున్న విషయాన్ని అధికారులు గుర్తించి చెరువులోని మొసళ్లను ఇక్కడిస్తు తరలించి మొసళ్ళ భారి నుండి తమను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి : జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్**



ఫిర్యాదుల స్వీకరిస్తున్న ఎస్పీ ఆర్ గిరిధర్

**వనపర్తి టౌన్ జులై15 ప్రభాతవార్త:** సోమవారం నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి మొదటగా ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వ హించే ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలు సుకొని సంబంధిత అధికారిని ఆఫీసుకు పిలిపించి మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజ లకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. సోమవారం నాడు జిల్లాలోని మొత్తం 05 ఫిర్యాదులు రావడం జరిగింది.

## ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తా

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



విద్యాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**అమరచింత జులై 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తామని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి సందర్శించారు. పాఠశాలలో 90 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులకు చదువులలో అటంకం కలుగుతుందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి జిల్లా విద్యా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగల్ కడుమూర్ గ్రామ విద్యార్థులకుచదువుల్లో ఎలాంటిఇబ్బంది కలగకుండా వారంలోగా పాఠశాలలకుఉపాధ్యాయులను నియమిస్తామనిఎమ్మెల్యే వాకిటిశ్రీహరి హామీ ఇచ్చారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**మక్తల్ టౌన్, జులై15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేసి విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సొంతంగా ఒక్క నోటిఫికేషన్ వేయలేదు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ మళ్లీ కొన్ని పోస్టులు కలిపి కొత్త నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అయితే డీఎస్సీ గ్రూప్స్ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో నేడు సెక్రెటరీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులు ధర్నాలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు ఇప్పటివరకు మంత్రి లేకపోవడంలో మీ ఆంతర్యం ఏంటని అన్నారు. నిరుద్యోగులతో పెట్టుకుంటే మాడి మసైపోతారని వారు హెచ్చరించారు. అరెస్టైన వారిలో నిరుద్యోగులు సాగర్, బాల్‌రెడ్డి, నరసింహ, మహేందర్, శ్రీను ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గౌడన్నలకు సమున్నత గౌరవం

● మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ బండారు శ్రీనివాస్‌గౌడ్



**వనపర్తి రూరల్ జులై 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడన్నలకు సమున్నత గౌరవం దక్కుతుందని వనపర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లష్కర్ గూడలో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి గౌడ కులస్తులను గౌరవిస్తూ పలు మంత్రి, ఇతర క్యాబినెట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గర్వంగా ఉంటుందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తులకు గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు ధ్వంసం కావడంతోగౌడ కులస్తులకు చేతివృత్తి పని నిలిచి పోయిందని, దానికి ప్రత్యామ్నయంగా ప్రభుత్వ భూములలో, గుట్టలలో ఈత చెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం హర్షిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సిఫారసుతో నాకు సీఎం వనపర్తి మార్కెట్‌యార్డ్ చైర్మన్‌పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. అంతేగాక గౌడ సంఘానికి ఇంత సహాయం చేస్తున్నందుకు వారి సేవలకు మేమంతా వారికి రుణపడి ఉంటామని ఆయన తెలియజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పొన్నం ప్రభాకర్‌గౌడ్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భూత్పూర్‌లో ఎరువులు, విత్తనాల దుకాణాలపై విస్తృత తనిఖీలు

**భూత్పూర్, జూలై 15, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను సోమవారం విజిలెన్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని రైతు సేవా సహకారం సంఘం ఆధ్వర్యంలో నడిచే ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రం, అన్నదాత ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్, అన్నపూర్ణ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్, శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్, తెలంగాణ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ తదితర దుకాణాలను టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు చేశారు. ఎరువులు, విత్తనాల స్టాక్, సేల్స్ రిపోర్ట్స్, రిజష్టర్లు, ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు, స్టాక్ నిల్వలు, రవాణా పత్రం, ఆన్‌లైన్ బిల్లులు, లైసెన్స్ రెన్యూవల్ వంటి అంశాలను తనిఖీ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారి గోపీనాథ్, భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు పోలీస్ సిబ్బంధి పాల్గొన్నారు.



తనిఖీ నిర్వహిస్తున్న టాస్క్ అధికారులు గోపీనాథ్, పోలీస్ ఎస్సై చంద్రశేఖర్

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**వనపర్తి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



ట్రై సైకిల్‌ను అందజేస్తున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి జులై15 ప్రభాతవార్త:** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దు అని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ చిర్ల వెంకటేశ్వర్లతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నాడు మొత్తం(58) ఫిర్యాదులు వచ్చాయి. పెద్దగూడెం గ్రామానికి చెందిన బీచుపల్లి తన దివ్యాంగుడు అయిన కుమారుడు యాదగిరికి మూడు చక్రాల వాహనం ఇవ్వాల్సిందిగా అభ్యర్తించగా వెంటనే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ట్రై సైకిల్ ను అందజేశారు. జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం

**పనులను పూర్తి చేయాలి లేని పక్షంలో చర్యలు తీసుకుంటాం..**

**వనపర్తి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి జులై 15 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చాలా పాఠశాలలు పూర్తయ్యాయని కొన్ని పాఠశాలలు మాత్రమే మిగిలి పోయాయన్నారు. మిగిలిన వాటిని నెల అఖరిలోగా పూర్తిచేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మిగిలిపోయిన పాఠశాలల పనుల పురోభివృద్ధి పై ఒక్కొక్కటిగా సమీక్ష నిర్వహించారు. పాఠశాలకు పెయింటింగ్ పనులు సైతం త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్య

● ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా



బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

**ఉప్పునుంతల, జులై15 ప్రభాతవార్త:** చిన్నారులకు ఆటపాటలతో విద్యాభ్యాసాన్ని అందిస్తున్న అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులను చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలికల పాఠశాల నుంచి ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో మన ఆట అంగన్‌వాడి బాట అనే కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ బిపాషా మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రంలో మూడు నుండి ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో ఉండేలా చూడాలని వాళ్లందరికి ప్రైవేట్ పాఠశాలకు పోకుండా అంగన్‌వాడి కేంద్రాల్లోని నర్సరీ నుంచి ఎల్‌కెజీ, యుకెజీ చదివే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరకుండా ప్రైవేట్ పాఠశాలలో చేరుతున్న చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించి విద్యనందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. దీనికి తోడుగా అంగన్‌వాడి చెరువు గ్రామాల్లో ఉన్నవాడు ఈడు కలిగి బడి బయట ఉన్న ప్రతి ఒక్కరిని అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషాతో పాటు ప్రాథమిక బాలికల పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, అంగన్‌వాడికార్యకర్తలు, పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న మత్స్యకారులు

**బిజినేపల్లి, జులై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ సంఘం జిల్లా నాయకులు బయ్య వెంకటస్వామి, తుమ్మల అల్లోజీలు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజన సమస్యలను పరిష్కారం చేయాలని ఎన్నో సంవత్సరాల చిరకాల కోరికగా మిగిలిన బిసి డి నుండి బిసి ఏకు ముదిరాజులను చేర్చాలని కోరారు. కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రతి సంవత్సరం 100 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మత్స్యశాఖ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. రాజకీయ రంగంలో ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానంకల్పించాలని, తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు ముదిరాజ్‌లకు కల్పించాలని, రాజ్యసభలో ఒక స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ముదిరాజ్‌ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నిరసన తెలిపారు. అనంతర ం డిప్యూటీ తహసిల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గొడుగు సహదేవుడు, మస్కూరి బంగారయ్య, సొప్పరి బాలస్వామి, మిద్దెయాదయ్య, కాశన్న, పేట శంకర య్య, నరసింహ, జంగయ్య, శ్రీనివాసులు, మన్యంకొండ ఇండ్ల మల్లికార్జున్, తిరుపతయ్య, వడ్డెమాన్ రాముడు, బాలస్వామ, ఆంజనేయులు, శ్రీశైలం, పర్వతాలు, ఆంజనేయులు, కేశవులు, కొండయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**టీజెస్ జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష**



**వనపర్తి టౌన్ జులై15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో వారి నివాసంలో విలేకరుల సమక్షంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్‌పాష మాటాడుతూ పట్టణం కేంద్రంలో వార్డులలో దోమలతో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ అధికారులను కోరారు. మున్సిపాలిటీలు, గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గుంతలను పూడ్చాలని, ప్రతి వార్డులలో బ్లిచింగ్, ఆయిల్ బాల్స్, ఫారింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు కృషి చేయా లని, అన్నారు రామన్ పాడు మంచినీటి ట్యాంకులను ప్రతినెలా 1,11, 21 తేదీలలో తప్పనిసరిగా క్లీనింగ్ చేసి కోర్లినేషన్ చేపట్టాలని, షెడ్యూలు ప్రకారం ఫాగింగ్ పనులు పకడ్బందీగా చేపట్టి దోమల నివారణకు కృషి చేయాలని తెలిపారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి వారం రోజులకు ఒకసారి మున్సిపల్ అధికారులు మురికి కాలువలో బ్లిచింగ్ పౌడర్ పిచికారి చేయాలని అన్నారు. నీరు ఎక్కువ కాలం నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని కొన్ని వార్డులలో ఓపెన్ ప్లాట్లలో, పిచ్చి మొక్క లు, గడ్డి మొక్కలను తొలంగించాలనిపత్రిక సమావేశంలో అన్నారు.

### ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయాధికారి



**ఊట్కూర్, జులై15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాతో పాటు, నకిలీ మందులు కాని ఎరువులు కానీ, విత్తనాలు కానీ అమ్మిన లేదా అధిక ధరలకువిక్రయించినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫర్టిలైజర్ దుకాణంలోనే రికార్డులను పరిశీలించి రైతులకు అవసరమైన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ఫర్టిలైజర్ సిబ్బంది ప్రవీణ్, నవీన్ వ్యవసాయ అధికారిని శాలువాతో సన్మానించారు.

### అకాల వర్షంలో ఆగని అరెస్టులు

**ఊట్కూర్, జులై 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో హైదరాబాద్ సచివాలయ ముట్టడికి వెళ్తున్న యువకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ పాలనలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం అలవాటే కదా. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎబివిపి నాయకులను అక్రమంగా ఉదయం కాపుకాసి ఎబివిపి నాయకుడు కెజె అరుణ్ అరెస్టు చేయడం జరిగింది. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే సహించేది లేదని విద్యార్థులతో చెలగాటమాడితే ఎబివిపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

## గోనెల రాధాకృష్ణకు కళా సేవకుడి అవార్డు



**జడ్చర్ల, జులై 15 ప్రభాతవార్త :** జడ్చర్లకు చెందిన సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ కళా సేవకుడి అవార్డు పొందారు. సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడు అంతరాజతీయ ప్రఖ్యాతి గాంచిన శాస్త్రీయ నృత్య కళాకారుడు డా. కళాకృష్ణ చేతుల మీదుగా గోనెల రాధాకృష్ణ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని సంప్రదాయాలు పెంపొందిస్తూ విద్యార్థుల్లోని దేశభక్తిని పెంపొందిస్తూ విద్యార్థుల్లోని దేశభక్తిని పెంపొందిస్తూ విద్యా ర్థుల కళను ప్రోత్సహిస్తూ జాతీయ సమైక్యత పెంపొందించేందుకు రాధాకృష్ణ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నవ, యువ కళాకారులను వివిధ కళలలో వారి నైపుణ్యాన్ని పెంపొందిస్తూ లలిత కళల ద్వారా దేశభక్తిని పెంపొందించడానికి, చిత్రకళనాట్యకళా సంగీత శిల్పకళారంగవల్లి భరతనాట్యము జానపదం, చిత్రకళ ప్రోత్సహిస్తున్న కళా రంగంలో విద్యార్థులు చైతన్యపరుస్తున్న సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణసాంస్కృతిక సామాజిక, భక్తి, ధార్మిక, సాహిత్యరంగంలో సేవలందించిన కళాభిమానుడిగా కళాకారుడుగాకళా సేవకుడుగా సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందిస్తున్న రాధాకృష్ణకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుశర్మ లక్ష్మీనారాయణ, శేఖర్, జి.శివాజీ, వేణుగోపాల్, నిరంజన్, సంస్కార భారతిసభ్యులు, సస్థబలోపేతం చేయమని సూచించారు.

### కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్ ఎన్.వెంకటేశ్వర్లు**

**వనపర్తి టౌన్ జులై 15 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎస్.డి.ఎం లా కళాశాలల్లో కొత్త క్రిమినల్ చట్టాల గురించి సోమవారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ (లీగల్ బ్యూరో) యుజిసి, డాక్టర్ ఎన్. రాంప్రసాద్, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆఫ్‌లా, పాలమూరు విశ్వవిద్యాలయం వారు పాల్గొన్న కొత్త క్రిమనల్ చట్టాల గురించి వారి అమూల్యమైన సందేశం తో విద్యార్థులకు కళాశాలలో సౌకర్యాలను అన్నింటిని పరిశీలించి, చాలా అద్భుతంగా ఉన్నాయి. విటన్నింటిని సద్వినియోగం చేసుకోవాలి అని వారు విద్యార్థులతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాలేజీ యొక్క పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా మీరు కష్టపడాలి. వచ్చే విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినటువంటి కె.భాస్కర్, సెక్రటరీ ఆఫ్ ఎస్.డి.ఎం లా కళాశాల వనపర్తికి అభినందనలు తెలిపారు.



విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్

## మానవత్వం చాటిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది

▸▸ విద్యుదాఘాతానికి గురైన వానరాన్ని కాపాడిన వైనం



భూత్పూర్ జాతీయ హైవే-44 కూడలి వద్ద విద్యుదాఘాతానికి గురై నేలపై పడిన వానరం

**భూత్పూర్, జూలై 15, ప్రభాతవార్త:** ప్రమాదానికి గురై ఆపదలో ఉన్న వానరాన్ని పరుగు పరుగున వచ్చి ఆసుపత్రికి తరలించి మూగ జీవి ప్రాణాన్ని కాపాడిన భూత్పూర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంధి ఉదంతం సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గడిచిన రెండ్రోజులుగా ఎడతెరిపిలేని వర్షం చినుకులు కురుస్తున్న నేపథ్యంలో భూత్పూర్ బస్టాండ్ జాతీయ రహదారి-44 కూడలి వద్ద సోమవారంఉదయం పది గంటల సమయంలో ఓ వానరం వర్షంలో చెట్టుకొమ్మపై ఎగిరేం దుకు ప్రయత్నిస్తుండగా, అచేతనంగా వానరం ఒక కాలు పక్కనే ఉన్న విద్యుత్ తీగకు తగిలి వానరం విద్యు దాఘాతానికి గురై నేలపై పడి గిలగిలా కొట్టుకుంటూ ఆపస్మారక స్థితికి చేరుకుంది. పక్కనే పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై భూత్పూర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గమనించి మానవతా దృక్పథంతో హుటాహుటిన వానరం వద్దకు చేరుకుని దాన్ని లేవనెత్తుకుని పరుగు పరుగున పక్కనే ఉన్న పశువైద్య ఆసుపత్రి తీసుకెళ్లారు. ఆపస్మారక స్థితిలో ఉన్న వానరాన్ని పశువైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ స్పందించి చికిత్స నందించి బతికించారు. మూగజీవిని కాపాడినపారిశుద్ధ్య సిబ్బంధిని, సకాలంలో వైద్యం అందించి చనిపోయే వానరాన్ని బతికించిన పశువైద్యాధికారిని పలువురు ప్రశంసించారు.

## అంగనవాడీ టీచర్లకు జీతాలు పెంచాలి

**ఇటిక్యాల జులై 15 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇంక పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడి టీచర్లు హెల్పర్స్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తానని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు వారికి హామీ ఇచ్చారు.

## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు

**కొత్తకోట జులై15 ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు జనంపల్లి కిరణ్ మండిపడ్డారు. మేఘారెడ్డి డిఎస్‌సి, గ్రూప్-2,3 పోస్టులు పెంచి, వాటి పరీక్ష తేదీలను వాయిదా వేయాలని కోరుతూ తెలంగాణ సచివాలయం ముట్టడిలో భాగంగా బిఆర్ఎస్ నాయకుడు కొత్తకోట జనంపల్లి కిరణ్ ని పోలీసులు అదుపులోనికి తీసుకోని కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ నిర్భంధాలు అరెస్టులు విద్యార్థి ఉద్యమాలను ఆపలేవని కొట్లాడే తెచ్చుకున్న రాష్ట్రంలో నిరం తరం పోట్లాడుతారని ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్థుల ఉద్యమా న్నిముందు నడిపిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి అక్రమ అరెస్టులు మీద కాకుండా విద్యార్థులకు, నిరుద్యోగులను ఇచ్చిన హామీలమీద దృష్టి పెట్టి ఆహామీలను నెరవేర్చాలనివనపర్తి జిల్లా బిఆర్ ఎస్ తరపున డిమాండ్ చేశారు. వీరితో పాటు శివ యాదవ్ ఉన్నారు.

## పాలెం విద్యా సంస్థలకు పాత రోజులు

**బిజినేపల్లి, జులై 15 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ గుర్తింపుతో పాలెం విద్యా సంస్థలకు పాత రోజులు వచ్చాయని పూర్వ విద్యార్థి, మాజీ ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కళాశాల అటానమస్ గుర్తింపు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. విద్యారాణికి సోమవారం సన్మానం చేశారు. కళాశాలలో న్యాక్ ప్రోగ్రాం నిర్వహించి తెలంగాణలోనే మంచి కళాశాలగా, అటానమస్ గుర్తింపు వచ్చే విధంగా కృషి చేసినందుకు ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలియజేశారు. ముందు ముందు పూర్వ విద్యార్థుల తరపు నుంచి ఇంకా మంచి కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోనే అటానమస్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాలగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండవదిగా ఉన్నత గౌరవాన్ని దక్కించుకొని మరోకసారి తోటపల్లి సుబ్బయ్య కీర్తిని తెలంగాణ వ్యాప్తంగా వినిపించేలా చేసిందన్నారు. సుబ్బయ్యగారి కలల్ని నిజం చేసేలా, తిరిగి పూర్వవైభవం దక్కేలాప్రతి పూర్వ విద్యార్థి చేదోడునందిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రఫీ, రవిందర్‌రెడ్డి, జగదీష్, రామకృష్ణ, చందు, సుల్తాన్, శేఖర్, భాను, భాస్కర్, నాగిరెడ్డి తెలియజేశారు.

## రూ.40వేల కోట్లతో మూసి ప్రక్షాళన

- హైదరాబాద్-బెంగళూరు గ్రీఫ్ ఫీల్డ్ 12లేన్ల హైవేకు డీపీఆర్ సిద్ధం
- కేసీఆర్‌కు రాజకీయభిక్ష పెట్టిన పాలమూరును పట్టించుకోలే..
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- జడ్చర్లలో రూ.118కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మహబూబ్‌నగ్ బ్యూరో, జులై15, ప్రభాతవార్త:** మూసి నది, నల్గొండలో ఫ్లోరైడ్ వల్ల వేలాది మంది రోగాలబారిన పడి ఇబ్బందులు పడుతుంటే గత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో బాలానగర్, రాజాపూర్, మిడ్జిల్‌లో రూ.118కోట్లలో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణతోపాటు ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదనరెడ్డి, వీర్లపల్లి శంకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్చర్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లా మూసి నీళ్లతో, మరోవైపు ఫ్లోరైడ్ భాదతో అల్లాడుతున్న సందర్భంలో సీఎం రేవంత్‌రెడ్డి సమారు రూ.40వేల కోట్లతో మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసి నది ప్రక్షాళనకు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. గతంలోనే నోటిఫికేషన్ ఇచ్చామని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు మరి ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. 24గంటలు పని చేస్తున్న ఏకైక సీఎం సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో గ్రూప్స్ పరీక్షల పేపర్లను జిరాక్స్ సెంటర్లలో పెట్టి అమ్మినవారు నేడు సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కేటీఆర్ విదేశాల్లో తిరిగి హైదరాబాద్ నేను డెవలప్‌చేశానని చెబుతున్నాడని, రాజశేఖర్‌రెడ్డి హయాంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, కోకాపేట, ఔటర్ రింగ్ రోడ్డు అభివృద్ధి చేయడంతో లక్షలాది మందికి ఐటీ కేంద్రంగా హైదరాబాద్ మారిందని గుర్తుచేశారు. రీజినల్ రింగ్ రోడ్డుతో ప్రపంచంలోనే హైదరాబాద్‌కు పేరుప్రఖ్యాతలు రానున్నాయని, చుట్టూ 30కిలోమీటర్ల వరకు ఐటీతోపాటు ఇతర పరిశ్రమలు తీసుకొచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. జీతాలు ఇవ్వని దుస్థితికి గత ప్రభుత్వం తీసుకొస్తే తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తారీఖునే జీతాలిస్తున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును ఆగం చేశారని అన్నారు. హైదరాబాద్ - బెంగళూరుకు గ్రీన్ ఫీల్డ్ హైవే 12లేన్లుగా చేసేందుకు డీపీఆర్ ప్రారంభమైందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో 32జెడ్పీ చైర్మన్లు, జీహెచ్‌ఎంసీ మేయర్ సహా గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. తాను కూడా మంత్రి వదిలి నడిరోడ్డుపై దీక్ష చేశానని, కేసీఆర్ లాగా చావు నోట్లో తలపెట్టినా అని ఎప్పుడు అనలేదన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రావడంతో కేసీఆర్ పాత్ర ఏమీ లేదన్నారు. తెలంగాణ వచ్చాక పదేండ్లు పాలించినా ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన నెట్టెంపాడు, జూరాల, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులే ఉన్నాయన్నారు. గతంలో ఆంధ్రా సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి మన నీళ్లు అక్రమంగా దోచుకెళ్లినా కేసీఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు పెద్ది వెంకటేష్, కౌన్సిలర్ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన కలెక్టర్



స్టాక్ రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై15 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండల పరిధి లోని దేశిఇటీక్యాల గ్రామ పరిధిలో ఉన్న పంట పొలాల్లో వేసిన పత్తి, వరి పంటలు సాగు చేస్తు్న రైతులు నాగయ్య, రాములు, శేఖర్‌రెడ్డిల వ్యవసాయ పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎన్ని ఎకరాల పొలం లో ఏ పంటలను సాగు చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంటలకు కావాల్సిన సాగునీటి సరఫరా, ఎరువులు, విత్తనాల పేర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని శ్రీనివాస,అగ్రో గ్రోమోర్ విత్తనాల దుకాణాలను కలెక్టర్ బదావత్ సంతోష్ అకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాల, యూరియా స్టాక్ రిజిస్టర్లను రైతుల వారిగా విక్రయించిన విత్తనాలు, యూరియా రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ఎక్కువగా వినియోగించే యూకే పత్తి రకం విత్తనాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ డివిజనల్ వ్యవసాయాధికారి రమేష్‌బాబు, నాగర్‌కర్నూల్ మండల వ్యవసాయాధికారి నర్మదలు ఉన్నారు.

## అప్రెంటిష్ మేళా ద్వారా ఉపాధి

**మూడు సెట్ల జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలి : డిఐఈఓ శ్రీధర్ సుమన్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 15 ప్రభాతవార్త:** ఇంటర్ బోర్డు, ఒకేషనల్ విభాగం వారి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం అప్రెంటిషిప్ మేళా నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ డిఐఈఓ శ్రీధర్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళాకు వచ్చే విద్యార్థులు ఎస్ఎస్‌సి మెమో, ఇంటర్ మెమో, ఆధార్ కార్డు 3 సెట్ల జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని తెలిపారు. ఈ అప్రెంటిషిప్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ఈమేళాలో భాగంగా 2021, 22, 2022,23, 2023,24 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు, ఒకేషనల్ విభాగం వారి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వనపర్తి,నారాయణపేట, గద్వాల,నాగర్‌కర్నూల్ జిల్లా కళాశాలల ఒకేషనల్ సిబ్బంది, ప్రిన్సిపాళ్లు, జిల్లా అధికారులు విద్యార్థులకు తగు అవగాహన కల్పించాలని అన్నారు. 18వ తేదీన జరిగే ఈ మేళా ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు కొనసాగనుందని, ఈ మేళా ద్వారా వందలాది మంది విద్యార్థులు వివిధ వృత్తుల్లో స్థిరపడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపల్లికి బిటి రోడ్డు మంజూరు చేయండి



వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**రాజాపూర్,జులై 15 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుంచి ఇబ్రహీంపల్లి గ్రామానికి బిటి రోడ్డు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎంపి డికె అరుణకు ఇబ్రహీంపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఈ మేరకు జడ్చర్ల ఎమ్మెల్యేతో కలిసి డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి, ఎంపికి, వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు గతంలోనే ఇబ్రహీంపల్లి గ్రామానికి బిటి రోడ్డు మంజూరైనప్పటికి నేటి వరకు ఎలాంటి పనులు చేపట్టలేదని మంత్రికి,ఎంపికి తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన బిటి రోడ్డును మంజూరుచేసి త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. బిటి రోడ్డు లేకపోవడం వలన ఇటు విద్యార్థులు అటు రైతులు, గ్రామస్తులు ఈ రహదారి ఉండా ప్రయాణించాలంటే భయపడుతున్నారని గ్రామస్తులు వారికి తెలియజేశారు.


## అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి



బృంగి ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై15 ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద అంగనవాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఐసీడీఎస్ ఆమనగల్లు ప్రాజెక్టు, కల్వకుర్తి ప్రాజెక్టుల పరిధిలోని అన్ని మండలాల అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ ఉద్యోగులు 25 రోజుల సమ్మె చేశారని, సమ్మె సందర్భంగా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయాకు రూ.1లక్షతో పాటు 25 రోజుల సమ్మె వేతనం కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికి కూడా చెల్లించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిచాలని కోరుతూ ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు, పెంటయ్య, అంగన్‌వాడీ, కల్వకుర్తి ప్రాజెక్టు నాయకురాలు అలివేలు, శిరీష, సుచరిత, లక్ష్మమ్మ, స్వప్న, లక్ష్మి, నిర్మల, తదితరులు ఉన్నారు.

## జేపీనగర్ నూతన ప్రిన్సిపాల్‌గా శ్రీధర్‌రావు



**కల్వకుర్తిరూరల్, జూలై 15 ప్రభాతవార్త:** జయప్రకాష్‌నగర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా శ్రీధర్ రావు బాధ్యతలు స్వీకరించారు. జేపీనగర్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన దానం బదిలీపై కందుకూర్ వెళ్లారు. ఆయన స్థానంలో బాలనగర్ గురుకులంలో పనిచేస్తున్న శ్రీధర్‌రావు జయప్రకాష్‌నగర్ గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ తాను కళాశా లలో విద్యార్థులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి విద్యార్థుల సమగ్ర వికాసాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. తాను గతంలో అధ్యాపకునిగా జయప్రకాష్ నగర్ గురుకుల పాఠశాలలో పనిచేసిన అనుభవం ఉందని ఆయన పేర్కొన్నారు.

# పార్టీ ఏదైన మనవాడే గెలవాలి

- అప్పుడే రాజ్యాధికారాన్ని సాధిస్తాం..
- సన్మాన సభలో ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాములు,పార్థసారథి.. ఎమ్మెల్సీ మధూసూదన్ నాయుడు
- భారీ ర్యాలీ, గజమాలలతో స్వాగతం పలికిన వాల్మీకులు



గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని గజమాలతో సత్కరించిన వాల్మీకి సంఘం నాయకులు

**ఇటిక్యాల జులై 15 ప్రభాతవార్త:** రాజకీయాలు వేరైనా పార్టీలు ఎన్నికలు వేరైనా మనవాడే ఎన్నికల్లో గెలవాలని వారంతరికీ సహకరించాలని నియోజకవర్గంలో వాల్మీకులంతా ఏకతాటిపైకి రావాలని ఎస్టీ రిజర్వేషన్ కల్పించుకునేందుకు పోరాటం చేదామని మాజీ మంత్రి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాములు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. సోమవారం అల్లంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వాల్మీకి మాజీ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట సమితి అధ్యక్షుడు మాజీ జెడ్పీటిసి మద్దిలేటి ఎర్రవల్లి మాజీ ఎంపిటిసి నీలి లక్ష్మీ శ్రీనివాసులు,వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, కర్నూలు ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ టీడీపీ మహిళా కార్య నిర్వాహకురాలు గుడిసె కృష్ణమ్మ, వీరాంజనేయులు, రామానాయుడు తదితరులు హాజరుకాగా అల్లంపూర్ చౌరస్తా నుండి ఏజీఆర్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద సంఖ్యలో వాల్మీకి సోదరులతో కలిసి ఓపెన్ టాప్ జీప్ లో వస్తూ భారీ క్రేన్ తో పెద్ద గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం అల్లంపూర్ నియోజకవర్గంలోని 7మండలాలలో వాల్మీకులు జెడ్పీటిసిలు, ఎంపిలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసిలు,సర్పంచులుగా సింగిల్ విండో డైరెక్టర్లు,వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన మాజీ ప్రజా ప్రతినిధులు మహిళామాజీ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాములు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకులను నమ్ముకుని వైకాపా నుండి అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకతాటి పై కొచ్చి నన్ను మూడవసారి గెలిపించారని గుమ్మనూరు జయరాములు అన్నారు. వాల్మీకి సమాజం తమ హక్కుల కోసం పోరాడుతుందని ఇది గుర్తించిన ఏపీలోని రాజకీయ పార్టీలు వాల్మీకులకు టికెట్లు ఇచ్చి గౌరవిస్తున్నాయని అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకమై వాల్మీకి నాయకులను గెలిపిస్తున్నారని కానీ తెలంగాణలో ఉన్న రాజకీయ పార్టీలని వాల్మీకుల ఓట్లతో గద్దనెక్కుతూ వాల్మీకులను విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 6లక్షల ఓట్లు ఉన్న వాల్మీకులకు టికెట్లు ఇవ్వడం లేదని రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కుతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో గద్వాల లో చక్రం తిప్పే నాయకుడిగా నీలి శ్రీనివాసులు చరిత్ర సృష్టించబోతున్నారని జోస్యం చెప్పారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వాల్మీకులు అనగా పడుతున్నారని వాల్మీకుల హక్కుల కోసం తాను ఎన్నికల ప్రచారంలో మోడీ సభలో ఆయన దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఉత్తర భారత దేశంలో వాల్మీకి సమాజానికి చెందిన వారంతా ఎస్టీలుగా ఉన్నారని కానీ ఏపీ. తెలంగాణలో వాల్మీకులు ఎందుకు బీసీలుగా ఉంటున్నారో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసి కచ్చితంగా వాల్మీకులకు న్యాయం చేస్తారని స్వయంగా ప్రధాన మంత్రి మోడీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాల్మీకి నాయకులు అన్ని పార్టీలలో ఉండాలని అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని టికెట్టు రాక పోయినా ఇండిపెండెంట్ గా నిలబడి ప్రజలకు చైతన్యపరిచి విజయం సాధించాలని అన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వారు ఎన్నికల్లో పోటీలో నిలబడిన బోయలంతా ఐక్యతతో ఉండి ఓటు వేయాలని కోరారు. అలాగే రాజకీయ పార్టీలు మన సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వకపోతే ధైర్యంగా ముందుకు వచ్చి మా వాడికి టికెట్ ఇస్తేనే మీ పార్టీకి ఓటేస్తామని ధైర్యంగా చెప్పాలన్నారు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లంపూర్ నియోజకరవ్గం లో అన్ని మండలాలలోని గ్రామాలలో వాల్మీకులు పోటీ చేయాలని విజయం కోసం అవసరమైతే నేను కూడా వచ్చి ప్రచారం చేస్తానని వివరించారు. తాను వైసీపీ పార్టీలో ఎమ్మెల్సీ అయిన వాల్మీకులను ఏకతాటిపైకి తీసుకువచ్చే పనిలో భాగంగా ఈ సభలో పాల్గొంటున్నారని ఎమ్మెల్సీ డాక్టర్‌హ మధుసూదన్ నాయుడుఅన్నారు. మేమంతా రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనావాల్మీకుల కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామని ఇదే స్ఫూర్తితోతెలంగాణలో వాల్మీకులుఐక్యతలో ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలోవాల్మీకి నాయకులు రమణ,మాజీ సర్పంచ్ మధుసూదన్ నాయుడు,మేడికొండ మాజీసర్పంచ్ వేంకటేష్ నాయుడు, బ్రహ్మేశ్వర నాయుడు, సంజీవనాయుడు అల్లంపూర్ నియోజకవర్గవ్యాప్తంగా7మండలాలలోని ఆయా గ్రామాల నుండివేలాది మంది వాల్మీకులు వాల్మీకి సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకులు, మాట్లాడుతున్న గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి

# పెండింగ్ బకాయిలు చెల్లించాలి

- కార్పొరేట్ ఆసుపత్రిలో నగదు రహిత చికిత్స అందించాలి
- పెన్షనర్ల జె.ఎ.సి నిరసన



కలెక్టరేట్ ఆవరణలో నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 15 ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై రాష్ట్ర పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చినదశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా పెన్షనర్లు నిరసన చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ద్వారా సమర్పించారు. నల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు చేతబూని నినాదాలు చేశారు. 100 మందిక పైగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేసిన పెన్షనర్ నిరసనలో పాల్గొన్నారు. రాష్ట్ర జెఎసి పక్షాన పరిశీలకులుగా ఎం.భరత్‌రెడ్డి,సిహెచ్ ఓంప్రకాష్, జి.ప్రకాష్‌రావు విచ్చేశారు. జిల్లా జేఏసీ పక్షాన కె. రామదాసు, కెసి వెంకటేశ్వర్లు, ఎన్. కిష్టయ్య, వెంకట్ స్వామిగౌడ్, కె.వామన్‌కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్షనర్ల జేఏసీ ఎన్నోమార్లు నూతన ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లినా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించడం తప్ప మరే సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగుడిఏలకు ఈనెల నుంచిమరో డిఏ తోడైందని, ఈ బకాయిలు చెల్లించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌తో అన్ని కార్పోరేట్ ఆసుపత్రిల్లో నగదు రహిత చికిత్స అందించాలని ప్రతి జిల్లాలో కనీసం రెండు, హైదరాబాదులో 10 వెల్‌నెస్ సెంటర్లు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని, 398 రూపాయల వేతనంతో పనిచేసి రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లతో పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం నామమాత్రంగా ఐదుశాతం ఇచ్చిన ఐఆర్‌ను 20 శాతానికి పెంచాలని, కమ్యూటేషన్ విలువ తిరిగి చెల్లించే కాలాన్ని 15 సంవత్సరాలకు బదులు 12 సంవత్సరాలను కుదించాలని, తెలంగాణ ఇన్సెంటివ్స్ పెన్షనర్లకు మంజూరు చేయాలని ప్రతి జిల్లాలోనూ హైదరాబాద్‌లోనూ పెన్షనర్స్ భవనాలు నిర్మించాలని తదితర డిమాండ్లతో నిరసన కొనసాగించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే జులై 30న హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర పెద్ద ఎత్తున జరిగే మౌన ప్రదర్శనకు పెన్షనర్లంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పాలమూరును పట్టించుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాను వెనుకబడి ఉందని అన్ని రంగాల అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రులను ఏర్పాటు చేసి వైద్యులను, నర్సులను ఏర్పాటు చేయలేదని వైద్యుల కొరత వల్లజడ్చర్ల సిహెచ్ పూర్తిస్థాయిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వైద్యులను, నర్సులను, ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయడానికి కల్నల్‌తో ఫోన్‌లో మాట్లాడడం జరిగిందని తెలిపారు. 15 రోజుల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది ఫర్నీచర్ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మొదటి విడతలో సీఎం నియోజకవర్గానికి 300 కోట్లు మిగతా నియోజకవర్గాలకు 50 నుంచి 100 కోట్లు తనశాఖ ద్వారా రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. హెచ్ఎల్ నియోజకవర్గానికి 130కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ టు బెంగుళూరు 12 రోడ్ల నిర్మాణానికి కేంద్ర మంత్రి అధికారులతో ఢిల్లీలో రివ్యూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ నాటికి ల్యాండ్ ఆక్టివేషన్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టి పనులను ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోని సమస్యలన్నింటిని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి తండాలకు రోడ్డు పనులను పూర్తి చేసేందుకు, తండాలకు రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు.

### పార్టీలకు అతీతంగా రోడ్లు బాగుచేసుకుందాం!

- జిల్లా వ్యాప్తంగా రోడ్ల పరిస్థితిపై సమీక్షిద్దాం..
- కేంద్ర,రాష్ట్ర సమన్వయంతో నిధులు తెద్దాం
- అభివృద్ధికి నా పూర్తి సహకారం అందిస్తా : ఎంపీ డీకే అరుణ

పార్లమెంట్ పరిధిలో రోడ్ల వ్యవస్థ దారుణంగా ఉందని, పార్టీలకతీతంగా రోడ్లను బాగుచేసుకుందామని ఎంపీ డీకే అరుణ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని రూ.118కోట్లలో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్ల శంకుస్థాపనకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి సహకారంతో నిధలు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.రోడ్లకు సంబంధించి జిల్లాలో ఒక సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా తండాలకు రోడ్ల వ్యవస్థ సరిగా లేదని, కేంద్ర రాష్ట్ర సహకారంతో అభివృద్ధి చేసుకుందామన్నారు. పాలమూరు అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఎంపి అరుణమ్మ కోరారు. మహబూబ్‌నగర్ తొలి మహిళ ఎంపిగా డీకే అరుణ అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కొబ్బరి కాయలు కొట్టే ప్రభుత్వం కాదు..**

**- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**



తమది గతంలో మాదరిగా అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరి కాయలు కొట్టి వదిలేసే ప్రభుత్వం కాదని ఏదైనా కార్యక్రమం చేపడితే తప్ప నిసరిగా పూర్తి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. 138కోట్ల రోడ్లు జడ్చర్లకు మంజూరు చేయించామన్నారు. జడ్చర్లకు ఆర్అండ్‌బీ శాఖ నుంచి రోడ్లు రూ.120 కోట్లని, ఎన్నికల కారణంగా శంకుస్థాపన చేయలేదన్నారు. జడ్చర్లలో 100బెడ్ దవాఖాన అని 30 పడకలతో ఏర్పాటు చేసి హడావుడిగా ప్రారంభించారని, స్టాఫ్, ఎక్విప్‌మెంట్ లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వారంలోనే జడ్చర్లకు దవాఖానకు వైద్యులను కేటాయిస్తామని చెప్పడంచాలా సంతోషమన్నారు.మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వ మన్నారు.జడ్చర్లకు 6సబ్‌స్టేషన్లు మంజూరు చేయించామన్నారు. వారంరోజుల్లో జడ్చర్లకు 132కేవీ సబ్‌స్టేషన్ మంజూరు అవుతుందన్నారు.అందరి సహకారంతో జడ్చర్ల నుంచి భూత్పూర్ వరకు ఇటు మహబూబ్‌నగర్ వరకు బైపాస్ రోడ్డు మంజూరు చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి, జూలై 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని సిలార్‌పల్లిలోని రైతు సత్యనారాయణ పొలంలో హార్టికల్చర్ అధికారులు నిర్వహించిన ఫాం అయిల్‌మొక్కలు నాటే కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని తమ వంతు మొక్కలు నాటి పెంచాలని, భవిష్యత్తు తరాలకు పచ్చని సమాజాన్ని అందించాలని సూచించారు. ఎకరాకు 50 మొక్కలు నాటి ఫాం అయిల్ పంట సాగు వల్ల కలిగే లాభాల గురించి హార్టికల్చర్ అధికారులు వివరించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి చక్రపాణి, కల్వకుర్తి అధికారి ఇమానా, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో నాగర్‌కర్నూల్ విద్యార్థుల ప్రతిభ



మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న మాస్టర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 15 ప్రభాతవార్త:** హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 7వ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో పోటీలు క్యోరుగి, పుంసే విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, వరంగల్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన విద్యార్థులు వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులతో పోటీ పడి పుంసే విభాగంలో సబ్ జూనియర్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఏ, మణికంఠ బ్రోన్ మెడల్ సాధించారు.క్యాడెట్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఏ.విఘ్నేష్ సిల్వర్ మెడల్ సాధించారు. పుంసే జూనియర్‌గర్ల్స్ విభాగంలో కె.రితిక, అక్షరలు బ్రౌన్స్ మెడల్స్ సాధించారు.మెడల్స్ సాధించినవిద్యార్థులను తెలంగాణ స్టేట్ తైక్వాండో జనరల్ సెక్రటరీ వహాస్ అలీ ఖాన్ విద్యార్థులకు మెడల్స్ వేసి అభినందించారు.మెడల్ సాధించిన విద్యార్థులనునాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్‌టి.శ్రీను, తైక్వాండో టెజరర్ స్వాతి, వైస్ ప్రెసిడెంట్ డి. రామకృష్ణ, పలువురు ప్రముఖులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

**జడ్చర్ల బస్సు ప్రమాద ఘటనపై ఎంపి డికె అరుణ ఆరా..**



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న పద్మజారెడ్డి, బిజెపి నాయకులు


**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 15 ప్రభాతవార్త:** జడ్చర్ల బస్సు ప్రమాదంలో గాయాల పాలైన వారిలో 15 మంది మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న ఎంపి అరుణమ్మ వైద్యాధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అంతేకాదు తన బాధ్యతగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి.పద్మజారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ వర్ధన్‌రెడ్డి, బిజెపి పార్లమెంట్ మీడియా ఇంఛార్జి కె.సతీష్‌కుమార్, ఆర్టీసి ఏజీఎం రామ్‌లను ఆసుపత్రికి పంపించి బాధితుల పరిస్థితి తెలుసుకోవాలని కోరారు. ఎంపి అరుణమ్మ ఆదేశాలతో ఆసుపత్రికి వెళ్లిన పద్మజారెడ్డి ఇతర నేతలు క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. 15 మందికి ప్రమాదంలో గాయాలు కాగా అందులో 12 మందికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించడం జరిగిందని, మిగతా ముగ్గరికి ఆసుపత్రిలోనే ఉంచుకుని వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. చికిత్స పొందుతున్న వారిలో మోహన్ అనే ప్రయాణీకుడితో పాటు మరో ప్రయాణీకుడి తలకు గాయాలు కాగాబస్సు డ్రైవర్‌సంజీవరాయుడికి కాలు విరిగినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

## నేడు సామాజిక రుగ్మతలపై అవగాహన

**ప్రవాహ ఆర్గనైజేషన్ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 15 ప్రభాతవార్త:** సోషల్ వర్క్ విభాగం పాలమూరు యూనివర్సిటీ, ప్రవాహ ఆర్గనైజేషన్ న్యూఢిల్లీ సంయుక్తంగా సామాజిక రుగ్మతలపై మంగళవారం యువతీ, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించి సోమవారం డా. ఎన్. చంద్రకిరణ్, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ పాలమూరు యూనివర్సిటీ వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ మేరకు మంగళవారం యూనివర్సిటీ లైబ్రరీ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులు డా. మధుసూదన్‌రెడ్డి, రిజిస్ట్రార్ పాలమూరు యూనివర్సిటీ, ప్రవాహ ఆర్గనైజేషన్ స్టేట్ కో ఆర్డినేటర్లు పాల్గొననున్నారు. అవగాహన కార్యక్రమానికి సోషల్ సైన్స్ విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని యువత విజయవంతం చేయాలని సోషల్ వర్క్ విభాగం అధిపతి డా. బండి పర్వతాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ పిఆర్ఓ డా. రవికుమార్, డిపార్టుమెంట్ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న శ్రీకురుమూర్తి ఆలయంలో లక్ష పుష్పార్చన



**చిన్నచింతకుంట,జులై 15 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలు బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆషాడమాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆషాడశుద్ధ ఏకాదశి రోజున లక్ష పుష్పార్చనతో పాటు అమ్మవారికి కుంకుమార్చన, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ లక్ష పుష్పార్చనలో పాల్గొనాల్సిన భక్తులు రూ. 151 రుసుము చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. లక్ష పుష్పార్చనపూజా కార్యక్రమంలో భక్తులుఅధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన ర్యాలీ

**చిన్నచింతకుంట,జులై 15 ప్రభాతవార్త:** రెండున్నర ఏండ్లు నిండిన చిన్నా రులను అంగన్‌వాడిలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు సోమవారం మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో అమ్మబాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి, సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడి కార్యకర్త కౌసల్య, తాజా మాజీ సర్పంచ్ రఘువర్ధన్‌గౌడ్, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం గోపాల్, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, గ్రామస్తులు పాల్గొన్నారు.